www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 4 జూన్ 2023

5

బాధితునికి 'గుడ్‌సీడ్' సాయం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

రోడ్డు ప్రమాదంలో కాలికి తీవ్ర గాయమై చికిత్స పొందుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన బాధితునికి శనివారం అమలాపురం నియోజకవర్గం వైసిపి నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు ఆర్థిక సాయం అందించారు. గొల్లవిల్లికి చెందిన దేవరపల్లి బాబురావు రోడ్డు ప్రమాదంలో కాలికి గాయమై చికిత్స పొందుతున్నాడు. చికిత్స నిమిత్తం అతని ఇంటి వద్ద బాబురావుకు రూ.15వేలసాయాన్ని రమణారావు అందజేశారు. కార్యక్రమంలో గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు గంటా ప్రసాద్, నేరేడుమిల్లి శ్రీను, కుంచే అర్జున్, నాగాబత్తుల రాజ్ కుమార్, పోలినాటి భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

సాయం అందజేస్తున్న దృశ్యం

టెన్షన్... టెన్షన్...

- ఒడిశా ఘటనతో జిల్లాలో భయాందోళన
- జిల్లాకు చెందిన వారి ఆచూకీ కోసం ముమ్మర ప్రయత్నం
- అందుబాటులోకి హెల్ప్‌లైన్ నెంబర్లు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఒడిశాలో జరిగిన రైల్వే దుర్ఘటనతో జిల్లాలో టెన్షన్ వాతావరణం నెలకొంది. గంట గంటకూ మృతుల సంఖ్య పెరగటంతో ప్రయాణీకుల బంధువులలో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ దుర్ఘటనలో తెలుగువారు 100కు పైగా ఉన్నారనే వార్తలు అందరినీ కలచి వేస్తున్నాయి. జిల్లాకు చెందిన ప్రయాణికులు కోరమాండల్ ఎక్స్‌ప్రెస్(12841)లో 31 మంది, బెంగళూరు-హౌరా(12864)లో ముగ్గురు రిజర్వేషన్ బోగీల్లో ప్రయాణించినట్లు అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. వీరిలో 25 మంది ప్రయాణికులు వారి గమ్య స్థానాలకు చేరినట్లు ధృవీకరించారు. మరో 9 మంది ఆచూకీ తెలియాల్సి ఉంది. వారి ఫోన్ నెంబర్లు అందుబాటులోకి రాకపోవడంతో వారి బంధువులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా యంత్రాంగం హెల్ప్ లైన్ నెంబర్లు అందుబాటులోకి తీసుకురావడంతో తమ వారి వివరాలను అందజేస్తున్నారు. జనరల్ భోగీల్లో ప్రయాణించే వారి వివరాలు తెలియాల్సి ఉంది.

కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ బి5 బోగీలో డి.ఇందిరకుమారి(59), డి.లోకేష్(36)ల ఆచూకీ తెలియరాలేదు. ఈ నలుగురు రిజర్వేషన్ సమయంలో ఫోన్ నెంబరు ఇవ్వలేదు. బి6 బోగీలో రాజేష్‌రామ్ (39), బి8 బోగీలో బి.పంజా(54)మొబైల్ నెంబర్‌లు ఉన్నా అవి పనిచేయట్లేదు. వీటిని ట్రేస్ అవుట్ చేస్తున్నారు. ఎటపాక మండలం పి.గన్నవరానికి చెందిన ఎస్3 బోగీలో ప్రయాణిస్తున్న ఫగురామ్ ముర్ము(48), సుశాంతి(40), అభిషిక్త్ (11) మొబైల్ నెంబర్లు సైతం నాట్ వర్కింగ్ అని రావడంతో అధికారులు సిగ్నల్స్ ఆధారంగా ట్రేస్ అవుట్ చేస్తున్నారు.

పెద్ద శబ్ధం వచ్చింది... ఏం జరిగిందో తెలీదు

మాది తాడేపల్లిగూడెం. నేను కలకత్తాలో ప్రయివేటు కంపెనీలో పనిచేస్తున్నాను. నేను షాలిమార్‌లో రైలు ఎక్కాను. బి4 ఎసి బోగీలో ఉన్నాను. రాత్రి 7.05 గంటల సమయంలో రైలు బనాడ్ గ్రామ సమీపానికి వచ్చేసరికి పెద్ద శబ్ధం వచ్చింది. బోగీ ఒకపక్కకు ఒరిగిపోయింది. నెమ్మదిగా బయటకు వచ్చి చూశాను. రైలు బోగీలు ఒకదానికి పైకి ఒకటి ఎక్కేసి ఉన్నాయి. ప్రయాణికులు హాహా కారాలు చేస్తున్నారు. ఆ సమయంలో నా కాళ్లూ చేతులూ ఆడలేదు. కొంత మందికి సాయం అందించాను. తరువాత రోడ్డు మార్గం గుండా వెళ్లి, మరో రైలులో రాజమండ్రికి వచ్చాను.

- ఉమామహేశ్వరరావు, తాడేపల్లి గూడెం



రాజమండ్రి రైల్వే స్టేషన్‌లో హెల్ప్‌లైన్ సంటర్

- రిజర్వేషన్ బోగీల్లో జిల్లా ప్రయాణికులు- 34 మంది
- కోరమాండల్‌లో ప్రయాణికులు - 31
- బెంగళూరు హౌరాలో ప్రయాణికులు - 3
- గమ్య స్థానాలకు చేరుకున్న వారి సంఖ్య - 27
- అందుబాటులోకి రాని ప్రయాణికుల సంఖ్య - 7

జనరల్ భోగీలో ప్రయాణికుల వివరాలు తెలియాల్సి ఉంది.

హెల్ప్‌లైన్ నెంబర్లు

రాజమండ్రి రైల్వేస్టేషన్ .0883-42420541-0543
ఎంపీ కార్యాలయం 98667 35454
కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ 8977935609

గమ్యస్థానాలకు 25 మంది

రెండు రైళ్లలో బయలు దేరిన ప్రయాణికుల్లో 25 మంది వారి గమ్య స్థానాలకు చేరినట్లు అధికారులు ధ్రువీకరించారు. కోరమాండల్ హెచ్1 భోగీలో జిల్లాకు చెందిన జి. వివేక్, జి.సత్యవతి, బి3లో కె.లక్ష్మణరావు, కె.సుభాషిణి పశ్చిమ బెంగాల్ చేరినట్లు తెలిసింది. అదే భోగీలోనీ శ్రీమంత సమంత్ కలకత్తా చేరారు. బి4లో సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్ అనుప్ కుమార్, అనామిక కుమారి ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ ద్వారా రాజమండ్రి చేరుకున్నారు. బి6 ప్రయాణికులు బసంత కాకాటి, లఖన్ రాయ్ రాజమండ్రి చేరుకుని ఛత్తీస్‌గడ్‌కు పయనమయ్యారు. బి8కి చెందిన వై.మురళీకృష్ణ సురక్షితంగా రాజమండ్రి చేరుకున్నారు. బి9 ప్రయాణికులు పి.సుబ్బారావు బస్సు మార్గం ద్వారా కొవ్వూరుకు చేరుకున్నారు. అదే భోగీ ప్రయాణికులైన సుర్జారాయ్ తిరిగి వెస్ట్‌బెంగాల్ చేరుకున్నారు. ఎస్1 ప్రయాణికులైన ఎండికె.అన్సారీ వెస్ట్‌బెంగాల్ చేరుకున్నారని తెలిపారు. ఎస్2 ప్రయాణికులైన హరిబాబు, అన్నపూర్ణ ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌లో రాజమండ్రి చేరుకున్నారు. అదే భోగీలో ప్రదీప్ గురు, కె. హేమంత్, ఎస్3లో వేణుకుమార్, జి. జగదీష్ వెస్ట్‌బెంగాల్ చేరుకున్నట్లు తెలిపారు. అదే భోగీకి ప్రయాణీకులైన డి.నవీన్ భువనేశ్వర్, సరోజ్‌కుమార్, ఎం యుగంధర్ వెస్ట్ బెంగాల్ చేరుకున్నట్లుతెలిపారు. బెంగళూరు-హౌరా ప్రయాణికులు ముగ్గురూ పాట్నా చేరుకున్నట్లు తెలిపారు.

ఒడిశా దుర్ఘటన బాధాకరం : ఎంపీ భరత్

ఒడిశా లోని బాలాసోర్ సమీపంలో జరిగిన కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదం అత్యంత దురదష్టకరమని ఎంపీ మార్గాని భరత్‌రామ్ అన్నారు. ఈ దుర్ఘటనకు సంబంధించి సమాచారం తెలియగానే ఆయన రాజమండ్రి రైల్వే స్టేషనుకు వెళ్ళి సంబంధిత అధికారులతో మాట్లాడారు. అనంతం మీడియాతో మాట్లాడారు. రాజమండ్రి రైల్వే స్టేషన్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారని తెలిపారు. ఆయన వెంట ఛీఫ్ టికెట్ ఇన్‌స్పెక్టర్ మౌళి చంద్రా, డిప్యూటీ టికెట్ ఇన్‌స్పెక్టర్ కళ్యాణ్ ఆకుల, ఆర్‌పిఎఫ్ జిఆర్‌పి స్టాఫ్ ఉన్నారు.

సమాచారం తెలిస్తే వెంటనే అందించాలి : కలెక్టర్

రైలు ప్రమాదంలో తూర్పు గోదావరి జిల్లా వారు ఎవరైనా వుంటే వారి వివరాలను కంట్రోల్ రూం నెంబర్ 8977935609కు ఫోన్ చేసి తెలపాలని కలెక్టర్ కె.మాధవీలత తెలిపారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, విఆర్‌ఒల ద్వారా జిల్లాకు చెందిన వారి సమాచారం సేకరించాలని ఆర్‌డిఒ, తహశీల్దార్లకు ఆదేశాలు జారీ చేశారు.

తారెత్తిస్తున్న ఎండలు

ప్రజాశక్తి-మండపేట

గత మూడు రోజుల నుంచి ఉష్ణోగ్రతలు పెరుగుదలడంతో ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. 40,41 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు నమోదుతున్న నేపథ్యంలో ఫ్యాన్ లేకుండా ఉండలేని పరిస్థితి నెలకొంది. పెరుగు తున్న ఉష్ణోగ్రతలకు తోడుగా వడగాల్పులు వస్తుండడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లేందుకు భయపడుతున్నారు. వాతావరణ శాఖ హెచ్చరిక చేసినట్లుగానే మండపేట నియోజక వర్గంలో 41 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో వద్ధులు చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు రోడ్ల పైకి ప్రజలు రాకపోవడంతో ప్రధాన కూడళ్ల రోడ్లు నిర్మానుష్యంగా మారాయి. ఎండ తీవ్రత కారణంగా పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో పలు దూకాణాలు మూతపడుతున్నాయి.

ఎండ నుంచిరక్షణకు గొడుగుతో వెలుతున్న చిన్నారి

వడ గాల్పులపై అప్రమత్తంగా వుండాలి

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దష్ట్యా ప్రజలు వడ గాల్పులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యు లు సూచిస్తున్నారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు ఎండ బారి న పడకుండా జాగ్రత్తలు పాటించడంతో బాటు వేసవి ఉపశమనానికి మజ్జిగ, బార్లీ, కొబ్బరి నీళ్ళు, చల్లని పానీయాలు సేవించాలని వైద్యులు సూచిస్తున్నారు. వేసవిలో సంభవించే అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగాఉండాలన్నారు.

దిశ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

దిశ డిఎస్‌పి ఎస్. మురళి

ప్రజాశక్తి-రామచంద్రపురం

విద్యార్థినులు, మహిళలు దిశ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని దిశ డిఎస్‌పి సుంకర మురళీమోహన్ విజ్ఞప్తి చేశారు. శనివారం దిశ చట్టంపై అవగాహన సదస్సు రామచంద్రపురం వివిఎస్ఎన్ కళాశాలలో నిర్వహించారు. జిల్లా ఎస్‌పి శ్రీధం ఆదేశాల రామచంద్రపురం డిఎస్‌పి ప్రసాద్ ఆధ్వర్యం లో అవగహనా సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్య అధితిగా హాజరైన సుంకర మురళి మోహన్ దిశ యాప్ వినియోగం పై పలు సూచనలు చేశారు. దిశ యాప్ ఉపయోగాలును విద్యార్ధులుకు వివరించారు, ఇటీవల ఏలేశ్వరం లోను, అమలాపురం లోను దిశ యాప్ వల్ల మహిళలకు రక్షణ కల్పించామని, నిందితులకు జైలు శిక్ష పడేలా ఈ చట్టం ఉపయో గపడిందన్నారు. ఈ యాప్ ను ప్రతి మహిళా డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు. యాప్ లేని విద్యార్థులకు దిశ యాప్ ను ఇన్‌స్టాల్ చేసుకునే విధంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర పురం సిఐ వి. దుర్గారావు, రామచంద్రపురం ఎస్ఐ డి.సురేష్ బాబు, దిశ పిఎస్ సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దిశ డిఎస్‌పి ఎస్.మురళి

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి -ఆత్రేయపురం

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంఎల్ఎ, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు శనివారం గడప..గడపకూ కార్యక్రమంలో భాగంగా ఆయన మండలంలోని తాడిపూడి గ్రామంలో ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గురించి వివరించారు అలాగే ప్రతి ఇంటికి తడి చెత్త పొడి చెత్త వేసేందుకు ప్లాస్టిక్ డబ్బాలను అందజేశారు కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు బోనం సాయిబాబా, ఎంపిపి కుండ అన్నపూర్ణ, మండల వైసిపి కన్వీనర్ శ్రీనివాసరాజు, సర్పంచ్ ముదునూరి సుబ్బలక్ష్మి, గణపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

చెత్త వేసేందుకు ప్లాస్టిక్ డబ్బా అందిస్తున్న ఎంఎల్‌ఎ చిర్ల



పట్టణంలో పనులుపరిశీలిస్తున్న మంత్రి వేణు

పూడికతీత పనుల పరిశీలన

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణంలో జరుగుతున్న డ్రెయినేజీ పూడికతీత పనులను మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ శనివారం పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ స్వచ్ఛ పట్టణంలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మెయిన్ రోడ్ కు రెండు వైపులా డ్రెయినుల్లో పేరుకు పోయిన చెత్త తొలగింపు, పూడిక తీయించు పనులు ఆయన పరిశీలించారు. ఛైర్‌పర్సన్ గాదం శెట్టి శ్రీదేవి, 20 వ వార్డు కౌన్సిలర్ కొండేపూడి సూర్య కుమారి , మునిసిపల్ కమీషనర్ శ్రీకాంత్ రెడ్డి, సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.

సాగులో సస్యరక్షణ చర్యలు

ప్రజాశక్తి - అంబాజీపేట

కొబ్బరి, కోకో సాగులో జూన్ మాసంలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలపై అంబాజీపేట ఉద్యాన పరిశోధన స్థానం శనివారం కరపత్రాన్ని ఉద్యాన అధిపతి బి.శ్రీనివాసులు విడుదల చేశారు. కొబ్బరి సాగు, నల్లముట్టి పురుగు,కొమ్ము పురుగు, తెల్ల దోమ, ఆకు తేలు, యాజమాన్య చర్యలు కరపత్రాల్లో వివరించారు. నల్ల మచ్చ తెగులు, వ్యాపించే అవకాశం ఉన్నందున ముందుగా గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. సామూహిక ఎలుకల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. కోకో పంట తోటలలో తొలకరి వర్షాల తర్వాత కొమ్మ కత్తిరింపులు చేపట్టాలన్నారు.

కార్మికుల హామీలను నెరవేర్చాలి

అమలాపురం మున్సిపల్ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-యంత్రాంగం

కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమా మహేశ్వరరావు డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరి ంచా లని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర జీపు జాతా తలపెట్టింది. శని వారం ఈ జీపుజాతా జిల్లాలో పలుచోట్ల పర్యటించింది. **ముమ్మిడివరం** ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు సంఘం ఆధ్వర్యంలో గత నెలమే 31న మున్సిపల్ వర్కర్ల సమస్యల పరిష్కారించాలని, పుటి ప్రతిపక్షనేత, ప్రస్తుత సిఎం జగన్ పాద యాత్రలో ఇచ్చిన హామీలు, శాసనసభ సాక్షిగా ఇచ్చిన హామీలు అమలు చేయాలి అని కోరుతూ తలపెట్టిన రాష్ట్ర జీపు జాతా శనివారం ముమ్మిడివరం మున్సిపల్ ఆఫీస్ వద్దకు చేరుకుంది. జాతా బృందానికి ముమ్మిడివరం నగర పంచాయతీ కార్మికులు, ఉద్యోగులు స్వాగతం పలికారు. ప్రచార జాతలో ఉమా మహేశ్వరరావు కార్మికుల, ఉద్యోగులు సమ స్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లా డుతూ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఏ ఒక్క పథకం అమలు కావడం లేదన్నారు. మొత్తం జిల్లాలో రెండు జాతాలుగా ఏర్పడి రాష్ట్రంలో ఉన్న అన్ని మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు కార్మికుల సమస్యల పై అధ్యయనం చేసి దీనిపై ఉద్యమానికి పిలుపు నిస్తామని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్, నూకల బలరాం, జిల్లా వ్యాసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎస్. సూర్యనారాయణ, ముమ్మిడివరం సిఐటియు మండల అధ్యక్షుడు నిమ్మకాయల వెంకటేష్ నగర పంచాయతీ ఉద్యోగుల సంఘం నాయకులు పెట్టా శివప్రసాద్, నక్కా అరుణ్ కుమార్, సురేష్, రమేష్, ఎం.శ్రీనివాసరావు, అజయ్ కుమార్, బాలయోగి, శివ, వెంకటే శ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న జీపు జాతాలో భాగంగా శనివారం రామ చంద్రపురం లోని మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికుల సమస్యల మీద జీపు జాతా నిర్వహించారు. ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లా యిాస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ కార్మికు లకు సిఎం జగన్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. కాంట్రాక్ట్ వర్కర్లని రెగ్యులర్ చేయాలని, 0 1 0 జీవో ప్రకారం జీతాలు ఇవ్వాలని, ఇంజినీరింగ్ వర్కర్స్ కి కనీస వేతనం, రూ.26 వేల ఇవ్వాలని, సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ జాత 8న విజయవాడ చేరుకుంటుందని అన్నారు. ప్రభుత్వం స్పందించి మున్సిపల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని పరిష్కరించక పోతేపోరాటానికి సిద్ధమవు తామన్నారు. ఈ జాతాలో సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరాం, రాష్ట్ర నాయ కులు టి. నూకరాజు, లక్ష్మి, వెంకట్రావు,వరలక్ష్మి, నాయు డు, రామ చంద్రపురం నాయకులు బాబురావు, నాగ భూషణం, పిల్లి వెంకట్రావు, వీరాజు, భీమశంకరం కార్మికులు పాల్గొన్నారు. **మండపేట** రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న జీపు జాతాలో భాగంగా శనివారం మండపేటలోని మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికుల సమస్యలపై జీపు జాతా నిర్వహించారు. ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిాస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ కార్మికులకు జగన్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. ప్రభుత్వం స్పందించి మున్సిపల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని లేకపోతే పోరా టానికి సిద్ధమవుతామని అన్నా రు. జాతాలో సి ఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరాం, జాతా లో రాష్ట్ర నాయకులు టి. నూక రాజు, లక్ష్మి, వెంక ట్రావు,వరలక్ష్మి, నాయుడు, రామచంద్రపురం నాయకులు బాబురావు, నాగభూషణం, పిల్లి వెంకట్రావు, వీరాజు, మున్సిపల్ సంఘ నాయకులు కొమరపు నరేంద్ర కుమార్, బంగారుకొండ, కార్మికులు పాల్గొన్నారు. **అమలాపురం**మున్సిపల్ కార్మికుల సమస్యల మీద రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న జీపు జాతలో భాగంగా శనివారం అమలాపురం లో మున్సిపల్ ఆఫీసు వద్ద మున్సిపల్ కార్మికుల సమస్యల మీద ఎపి మున్సిపల్ వర్కర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమా మహేశ్వర మాట్లాడుతూ కార్మికులకు జగన్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. కాంటాక్ట్ వర్కర్స్ ని రెగ్యులర్ చేయాలన్నారు. ఈ జాత 8న విజయవాడ చేరుకుంటుందని అన్నారు. ప్రభుత్వం స్పందించి మున్సిపల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, లేకపోతే పోరాటానికి సిద్ధమవుతావని అన్నారు. ఈ జాతాలో సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరాం, దుర్గాప్రసాద్, జాతాలో రాష్ట్ర నాయకులు నూకరాజు, లక్ష్మి, వెంకట్రావు, వరలక్ష్మి, నాయుడు అమలాపురం నాయకులు గోపి, ప్రసాద్ కార్మికులు పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో జీపు జాతా బృందం నినాదాలు

రామచంద్రపురంలో ప్రసంగిస్తున్న నాయకులు

విజేతలతో కోచ్ అబ్బులు తదితరులు

ఆర్చరీలో సిద్ధార్థ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఆలమూరు

కాకినాడలో నిర్వహించిన ఆర్చరీ పోటీల్లో ఆలమూరు మండల కేంద్రంలోని సిద్ధార్థ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారని కోచ్ టి.అబ్బులు శనివారం తెలిపారు. విజేతలు అండర్ 14(ఎ) విభాగంలో ఎన్.శ్రీ సాయి రేవంత్, (బి) విభాగంలో రాజమహేంద్రవరం నవదీప్ సిల్వర్ మెడల్స్ సాధించారు. అలాగే బి.లతీక్ ప్రణిల్, బాలికల విభాగంలో బి.షన్వతలు బ్రాంజ్ మెడల్స్ సాధించారన్నారు. విజేతలకు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ పద్మనాభం మెడల్స్ అందజేశారు. ప్రతిభను చూపిన విద్యార్థులను సిద్ధార్థ అధినేత కె.ముల్లారావు, ప్రిన్సిపల్ ప్రమోద్ లాల్, జూనియర్ కోచ్ లక్ష్మీ సందీప్ కిరణ్, మార్షల్ ఆర్ట్స్ కోచ్ వెంకటలక్ష్మి అభినందించారు.

రుడాలో ఆలమూరు మండలం విలీనం

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని 18 గ్రామీణ ప్రాంతాలను రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(రుడా) పరిధిలో విలీనం చేశారని ఎంపిడిఒ కె.జాన్ లింకన్ శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలను రుడా పరిధిలో విలీనం చేయడం వలన ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఇప్పటికే రుడా పరిధిలో గ్రామం పేర్లతో సూచించే సూచిక బోర్డులను ఏర్పాటు చేశామన్నారు. రోడ్లు, భవన నిర్మాణం వంటి పలు అభివృద్ధి కార్యక్రమా లతో పాటుగా లేఅవుట్ అనుమతులు, సంబంధిత తాత్కాలిక లేఅవుట్ ప్లాన్, తుది లేఅవుట్ ప్లాన్, లేఅవుట్ డెవలప్మెంట్ కంప్లీషన్ సర్టిఫికెట్లు జారీ, భూ క్రమబద్ధీకరణ వంటి అనేక అనుమతులు నిమిత్తం రుడా కార్యాల యంలో సంప్రదించి సులభతరంగా పొందవచ్చన్నారు.

రైలు ప్రమాద ఘటనపై విచారణకు డిమాండ్

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఒడిశా రైలుప్రమాద ఘటనపై న్యాయవిచారణ జరిపించాలని పిడిఎస్‌యు జిల్లా నాయకులు బి.సిద్దు డిమాండ్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్‌చేశారు. రైలు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిని వారికి సంతాపం తెలిపారు. కేంద్రం స్పందించి మరణించిన కుటుంబాలకు ఒక్కొక్కరికిరూ. 50 లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు.

8న కౌలు రైతుల ప్రచార జాతా

ప్రజాశక్తి - మామిడికుదురు

జిల్లాలోనిఈ నెల 8 న అన్ని మండలాల్లో పర్యటించి కౌలు రైతు ప్రచార జాతాను జయప్రదం చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా కమిటీ పిలుపు ఇచ్చింది. నగరం మార్కెట్ యార్డ్ నందు శనివారం అప్పారి వెంకటేశ్వర అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రచార జాత పోస్టర్ ఆవిష్కరి ంచారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు, కుడిపూడి వెంకటేశ్వరరావు, తాటికాయల ఉదయభాస్కర్, డివిజన్ కార్యదర్శి పీతల రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

జాతా పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం



స్వామి వారిని దర్శించుకుంటున్న యాత్రికులు

ఘనంగా బాలలాలాజీ పుష్పయాగం

ప్రజాశక్తి - మామిడికుదురు

బాల బాలాజీ స్వామి తిరు కువ్వణ మహోత్సవాలు శనివారం పుష్పయాగంతో ఘనంగా ముగిశాయి. ప్రధాన అర్చకులు మద్దాలి తిరుమల సింగరాచార్యులు ఆధ్వర్యంలో ఉప ప్రధాన అర్చకులు గొడవర్తి శ్రీనివాస్ అర్చక బృందం కల్యాణ కర్తలు యాత్రికులచే పూజలు నిర్వహించారు. వేల సంఖ్యలో యాత్రికులు స్వామి వారిని దర్శించుకున్నారు. ద్వాదశ ప్రదక్షిణాలు, చక్ర మండలార్చన, శ్రీ పుష్పయాగం (పవళింపు సేవ)తో తిరు కల్యాణ మహోత్సవాలు ముగిశాయి. సత్య సాయి భజన మండలి(అమలాపురం), శ్రీ రామాంజనేయ భక్త సమాజం (పెదపట్నం లంక), కూచిపూడి జానపద నత్య ప్రదర్శనలు నిర్వహించారు. ధర్మకర్తల మండలి చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ఇఒడి.శ్రీరామ వరప్రసాదరావు, ధర్మకర్తల మండలి సభ్యులు,ఆలయ సిబ్బంది, భక్తులకు కావలసిన ఏర్పాట్లు పర్యవేక్షించారు.

కొబ్బరి ఒలుపు కార్మికుల సంఘ సమావేశం

ప్రజాశక్తి- ఐ.పోలవరం

మురమళ్ల గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న కార్మిక భవనంలో కొబ్బరి ఒలుపు కార్మికుల సంఘం సమావేశం శనివారం గెల్ల జ్యోతిబాబు అధ్యక్షతన జరిగింది. వ్యాపారులతో కుదుర్చుకొన్న రేట్లు ఒప్పందం ప్రకారం ఈఏడాది జూన్ 1వ తేదీతో ముగిసిందన్నారు. ఒలుపు రేట్ విషయంలో సంఘం నిబంధనలు ప్రకారం చర్చించి ఒలుపు రేట్లు తెలిపే వరకు. ముమ్మిడివరం, కాట్రేనికోన మండలంలో ఉన్న కొబ్బరి కార్మికుల ఒలుపు సంఘాలవారు మాకు మద్దతు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో లంక ప్రసాద్, కె.శ్రీనివాస్, మట్టపర్తి వెంకన్న, జి.వెంకటేశ్వర రావు, ఇందుగుల ప్రసాద్, సవరపు బైరవమూర్తి, పెద్దిరెడ్డి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎమ్ఎమ్ఎస్‌కు నలుగురు ఎంపిక

ప్రజాశక్తి-మండపేట

ఎన్ఎమ్ఎమ్ఎస్‌కు స్థానిక గౌతమి మున్సిపల్ స్కూల్ నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. 2023 నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్‌కు నీలం వైష్ణవి జిల్లాలో 3వ ర్యాంకు, సాలా దీక్షిత 6వ ర్యాంక్ ఉమెన్ కేటగిరిలో జిల్లా మొదటి ర్యాంకు, ఎస్‌టి ఉమెన్ కేటగిరిలో జిల్లా మొదటి ర్యాంకు సాధించినట్లు స్కూల్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్.శోభావళి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గా

కోటబాబుకు గౌతమ్ పరామర్శ

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొర్లపాటి ప్రసాదరావు ఇటీవల మృతి చెందారు. శనివారం ఎపిసిసి అధ్యక్షులు జంగా గౌతమ్ మృతుడు ప్రసాదరావు కుమారుడు కోటబాబును, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ప్రసాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రసాదరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ములపర్తి మోహనరావు, మాచవరపు శివన్నారాయణ, నెల్లి వెంకటరమణ, ఒంటెద్దు బాబీ తదితరులు పాల్గొన్నారు.

ప్రసాదరావుచిత్రపటం వద్ద నాయకుల నివాళి

పలు కుటుంబాలకు పరామర్శ

మండపేట స్థానిక 3, 10వ వార్డులలో ఇటీవల మృతి చెందిన జుత్తుక వీరాజు, గూనపురెడ్డి పెద్దకాపు కుటుంబ సభ్యులను ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు శనివారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఆస్తి కోసం అక్కను చంపిన తమ్ముడు

ప్రజాశక్తి - అంబాజీపేట

ఆస్తి తగాదాలతో అక్కపై తమ్ముడు గునపంతో దాడి చేయడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఈ సంఘటన శనివారం వాకలగరువులో చోటు చేసుకుంది. బొక్కా కృష్ణవేణి (48) వివాహం నుంచి వచ్చి గత 8 నెలల క్రితం తన స్వగ్రామమైన వాకలగరువులో ఉంటోంది. ఆమె భర్త నుంచి విడాకులు తీసుకొని తన తమ్ముడు కొండబాబు దత్తత తీసుకొని తమ్ముడి ఇంటి వద్దే జీవనం సాగిస్తోంది. శనివారం ఆమె తమ్ముడు గునపంతో ఆమె తలపై మోది హత్య చేశాడు. చనిపోయిన కృష్ణవేణికి ఆస్తితగాదాలే కారణమని స్థానికులు తెలిపారు. మృతదేహాన్ని అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

రారెత్తిస్తున్న ఎండలు..

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో వేసవి ఉష్ణోగ్రతలు రారెత్తిస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోహిణి కార్తె నేపథ్యంలో రాజమహేంద్రవరంలో వారం రోజులుగా సరాసరి 43 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వడగాలులు నానాటికీ అధికమవడంతో ప్రజలు ఇళ్లనుంచి బయటకు వెళ్లేందుకు సైతం వెనకడుగు వేస్తున్నారు. జిల్లాలో వడదెబ్బ కారణంగా మృతి చెందిన సంఘటనలు మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయి. భానుడు ధాటికి ఉదయం 9 గంటల నుంచి ఎండ తీవ్రత అధికమవుతోంది. దీంతో మధ్యాహ్నం 1 నుంచి 4 గంటల వరకూ జిల్లాలో అనేక ప్రధాన కూడళ్లు నిర్మానుష్యంగా దర్శనమిస్తున్నాయి. స్వచ్ఛంద సంస్థలు, నగరపాలక సంస్థ ఏర్పాటు చేసిన చలివేంద్రాలతో ఊరట లభిస్తోంది. ప్రయాణికులు దాహార్తిని తీర్చుకునేందుకు దోహద పడుతున్నాయి. మరో వైపు విద్యుత్ కోతలు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. విద్యుత్ వినియోగం జిల్లాలో 21 మిలియన్ యూనిట్లకు చేరటంతో అప్రకటిత విద్యుత్ కోతలు అనివార్యంగా మారాయి. మరోవైపు ఈదురు గాలులు కారణంగా ఉమ్మడి జిల్లాలో స్తంభాలు కూలిపోయి కొన్ని ప్రాంతాల్లో 24 గంటల పాటు విద్యుత్ అంతరాయం ఏర్పడటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉక్కపోత, ఉమ్మదీతలతో అవస్తలు పడ్డారు.

మహానాడుతో టిడిపిలో నూతనోత్సాహం

ఈ వారాంతంలో నిర్వహించిన టిడిపి మహానాడు రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి జిల్లాలోని వేమగిరి వేదికైన విషయం విదితమే. మహానాడు సభను పురస్కరించుకుని ఎండను, వర్షాన్ని సైతం లెక్క చేయకుండా లక్షలాది మంది కార్యకర్తలు తరలిరావటం ఆ పార్టీలో నూతనోత్తేజాన్ని నింపింది. అధినేత చంద్రబాబు ప్రసంగం ఆద్యంతం కార్యకర్తలను ఉత్సాహపరిచింది. వివరిగా మేనిఫెస్టోను ప్రకటించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునివ్వటంతో ఎన్నికల శంఖారావం మోగింది. ఈ ప్రకటన అనంతరం రాష్ట్రం నుంచి జిల్లా స్థాయి నేతల వరకూ భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. తాము సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే ఓర్వలేక శ్రీలంకతో పోల్చారని, ఇపుడు అదే సంక్షేమ బాట పట్టారనే విమర్శలు వ్యక్తం చేశారు. మరి కొంత మంది 'ఆల్ ఫ్రీ బాబు' ప్రకటించిన మేనిఫెస్టోలోని పథకాలు అమలయ్యేనా..? అంటూ ఎద్దేవా చేశారు. 2014లో విడుదల చేసిన మేనిఫెస్టోలో ఎన్ని అమలు చేశారనే విమర్శలు సోషల్ మీడియాలో ఊపందుకున్నాయి. మరో వైపు అంతే దీటుగా తెదేపా సోషల్ మీడియా కూడా విరుచుకు పడింది. మాట తప్పను- మడమ తిప్పను అంటూనే వైసిపి విస్మరించిన సిపిఎస్ రద్దు, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికుల పర్మినెంట్ చేస్తామని హామీలను బుట్టదాఖలు చేశారంటూ ప్రతి విమర్శలు సంధించారు. మొత్తం మీద ఆ రెండు పార్టీలు సంక్షేమం పేరుతో ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత మొండి చేయి చూపిస్తున్నట్లు స్పష్టమవుతోంది.

రెజ్లర్ల ఆందోళనకు సంఘీభావం

లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా దేశ రాజధానిలో రెజ్లర్లు చేపట్టిన ఆందోళనతో బిజెపికి సెగమొదలైంది. దేశంతోపాటు అంతర్జాతీయంగా రెజ్లర్ల ఆందోళనలకు మద్దతు లభిస్తుంది. రైతు ఉద్యమ నేతలు సంఘీభావం తెలపడంతో ఉద్యమం మరింత ఊపందుకుంది. మరో వైపు వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, క్రీడా సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టి విశేష ప్రజా మద్దతు కూడగట్టాయి. ప్రముఖ క్రీడాకారులు సైతం ముందుకొచ్చి బిజెపి తీరును ఎండగట్టడం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. మరో వైపు జిల్లాలో నిర్వహించిన ఆందోళనలకు ప్రజలు ఆలోచింపచేశాయి.

ఒడిశా రైలు దుర్ఘటనతో జిల్లాలో టెన్షన్..

ఒడిశాలో రైలు దుర్ఘటనతో జిల్లాలో టెన్షన్ వాతావరణం నెలకొంది. కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొట్టడం, ఎదురుగా వస్తున్న బెంగళూరు -హౌరా ఢీ కొట్టడంతో ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. జిల్లాకు చెందిన ప్రయాణికుల కోసం అధికార యంత్రాంగం చూపిన చొరవ సత్ఫలితాలను ఇచ్చింది. 34 మందిలో 27 మంది సేఫ్‌గా ఇంటిగా చేరినట్లు స్పష్టమైంది. మరో ఏగుగురు ప్రయాణికుల వివరాలు తెలియాల్సి ఉంది.

యానాం వార్తలు

ఆర్ఎఒకు వినతిపత్రం అందిస్తున్న రైతులు

మద్యం బాబుల ఆగడాలపై ఫిర్యాదు

ప్రజాశక్తి - యానాం

మందుబాబులు కనకాల పేట పొలాల్లో మద్యం తాగి వాటిని తాగిన మైకంలో బద్దలు కొట్టడం వల్ల ఆ గాజు పెంకులు రైతులకు, ఆవులకు, గేదెలకు గుచ్చుకుపోయి ఆస్పత్రి పాలవుతున్నామని ఆర్ఎఒ మునిస్వామికి రైతులు శనివారం వినతిపత్రం అందించారు. వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకుని పొలాల్లో ఎవరిని తాగకుండా నిరోధించాలని కోరారు. సిఐ షణ్ముగం, ఎస్ఐ నూకరాజుకు కూడా వినతిపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో కోన సూరిబాబు, మాగాపు సుబ్బారావు, వంగ వీరబాబు, కోన చినసత్తియ్యా, కోన రామారావు కోన నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

కికెట్ టోర్నీ విజేత కెవిఆర్ జట్టు

ప్రజాశక్తి - యానాం

యానాం క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెట్టకూరు హైస్కూల్ మైదానంలో నిర్వహిస్తున్న సియాచిమ్ క్రికెట్ టోర్నమెంట్‌లో శనివారం ఫైనల్ మ్యాచ్‌లో రామా యూత్ -ఎ టీముపై కనకాలపేట కెవిఆర్ టీము ఘన విజయం సాధించింది. హోరాహోరీగా సాగిన ఈ టోర్నీలో మొదట బ్యాటింగ్ చేసిన రామా యూత్ 24.1 ఓవర్లలో 134 పరుగులు చేసి ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్ చేసిన కెవిఆర్ జట్టు 16.3 ఓవర్లలో కేవలం రెండు వికెట్లు కోల్పోయి 137 పరుగులు చేసి విజయం సాధించింది. కెవిఆర్ టీమ్ బ్యాట్స్మెన్ సునీల్ కాచర్ల అత్యధికంగా 52 బంతుల్లో 93 రన్స్ చేసాడు. గెలుపొందిన జట్లకు త్వరలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేస్తామని అసోసియేషన్ అధ్యక్షుడు పంతగడ సుమన్ బాబు తెలిపారు.

పటిష్టంగా లింగ నిర్ధారణ నిషేధ చట్టం అమలు

ప్రజాశక్తి - పెద్దాపురం

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేసేందుకు అందరూ కృషి చేయాలని ఆర్‌డిఒ జె.సీతారామారావు అన్నారు. శనివారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టం అమలుపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ చట్టాన్ని పగడ్బందీగా అమలు చెయ్యకపోతే సామాజికంగా స్త్రీ, పురుష నిష్పత్తిలో అసమానతలు చోటుచేసుకుని సమాజంలో అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ పి.సరిత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ లింగ నిర్ధారణ పరీక్షలు జరిపే కేంద్రాలపై పర్యవేక్షణ ఉండాలన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు డాక్టర్ సుదీప్తి, డాక్టర్ సాయికిరణ్, అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ సుప్రియ, హెచ్‌వి.వీరలక్ష్మి, న్యాయవాదులు సత్య రవికుమార్, కందుల వెంకటచలం తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ ప్రయోజనాల కోసం విత్తన మహోత్సవం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకుని రైతాంగ ప్రయోజనాల కోసం ఈ నెల 12న వ్యవసాయ విశ్వవిద్యాలయంలో విత్తన మహోత్సవం నిర్వహించన్నుట్టు పెద్దాపురం ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ డాక్టర్ చల్లా వెంకట నరసింహారావు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ మహోత్సవంలో వివిధ పంటల రకాల విత్తనాల ప్రదర్శనలతో పాటు విత్తనాల అమ్మకాలు కూడా జరుగుతాయన్నారు. వరిలో మారుటేరు బిపిటి, చీడపీడలను తట్టుకునే మచిలీపట్నం, నెల్లూరు రకాలు, మినుములో ఎల్‌బిజి, జిబిజి, టిబిజి, ఐపిఎం రకాలు, సెనగలో ఎన్‌బిఇజి, వేరుసెనగ, నువ్వులు, రాగులు, కొర్రలు, జొన్న రకాల విత్తనాలు ప్రదర్శించారు. శాస్త్రవేత్తలు వాటి లక్షణాలను రైతులకు వివరిస్తారన్నారు.

బిసిల రక్షణ చట్టంపై పలువురి హర్షం

ప్రజాశక్తి- తాళ్లరేవు

బిసిలకు రక్షణ చట్టం అంశాన్ని టిడిపి మేనిఫెస్టోలో చేర్చడం పట్ల పార్టీ అధినేత చంద్రబాబు చిత్రపటానికి తాళ్లరేవులో పార్టీ బిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కట్టా త్రిమూర్తులు, బిసి నాయకులు వాడ్రేవు వీరబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యాలయ సమన్వయ కార్యదర్శి మందాల గంగసూర్యనారాయణ మాట్లాడారు. గత నెల 27, 28 తేదీల్లో రాజమండ్రిలో జరిగిన మహానాడులో చంద్రబాబు బిసిలకు రక్షణ చట్టంపై మేనిఫెస్టోలో చేర్చడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కట్టా త్రిమూర్తులు మాట్లాడుతూ పార్టీ వ్యవస్థాపకులు ఎన్‌టిఆర్ కృషి మేరకు చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్ కల్పించాలని, ఆ మేరకు పార్టీపై ఒత్తిడి తీసుకురానున్నట్లు తెలిపారు. నీలపల్లి సర్పంచ్ చిట్టూరి నాగమణి, టేకుమూడి లక్ష్మణరావు, చిట్టూరి కల్కిమూర్తి, పిల్లి సత్తిబాబు, వాసంశెట్టి శ్రీనివాస్, జిత్తుగ శ్రీనివాస్, దెయ్యాల జానీ, కుడిపూడి రామకృష్ణ, దుర్గాప్రసాద్, గంజా సూరిబాబు పాల్గొన్నారు.

కమిషనర్‌గా రామారావు బాధ్యతల స్వీకరణ

సామర్లకోట రూరల్ : నూతన కమిషనర్‌గా జె.రామారావు శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు మున్సిపల్ కమిషనర్‌గా పని చేసిన నయీమ్ అహ్మద్ పొన్నూరు మున్సిపాలిటీకి బదిలీ కాగా గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ నుంచి పదోన్నతపై జయ రామారావు స్థానికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రామారావు మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రధానంగా తాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి సమస్యలున్నందున వాటన్నిటిని పరిష్కరించేందుకు సిబ్బంది అందరితోనూ మున్సిపల్ కౌన్సిల్‌ను కలుపుకొని ముందుకు వెళ్ళనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ సీరెడ్డి అచ్యుతరాజు, ఆర్ఒ రఘుబాబు ఆయా శాఖల సిబ్బంది ఉద్యోగులతో సమావేశమై మున్సిపాలిటీ పరిస్థితిలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ మేనేజర్ అచ్యుతరాజు పాల్గొన్నారు.

సైనికుల త్యాగాలు ఎనలేనివి

కాకినాడ రూరల్ : నేటి సవాలు వాతావరణంలో వివిధ దేశాలు, ప్రాంతాలు, మతాల మధ్య శాంతియుత వాతావరణం నెలకొల్పడంలో సైనికుల పాత్ర ఎంతో గొప్పదని ఆర్మీ విశ్రాంత ఉద్యోగి ఎస్.శ్రీ నగేష్ పేర్కొన్నారు. రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శాంతి పరిరక్షకుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశ సరిహద్దుల్లో సైనికులు వారి కుటుంబాలకు, ప్రియమైన వారికి దూరంగా ఉంటూ శాంతి మరియు భద్రత కోసం రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని అన్నారు. సంఘర్షణ ప్రాంతాల్లో ప్రమాదాలను ఎదుర్కొంటున్న పౌరులను రక్షించడంలో కూడా విశేష కృషి చేస్తున్నారని అన్నారు. శాంతియుతమైన, స్థిరమైన దేశం కోసం సైనికులు తమ ప్రాణాలను కూడా కోల్పోతున్నట్టు తెలిపారు. అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ సైనికుల త్యాగాలు ఎనలేనివన్నారు. ఈ కార్యక్రమంలో రాజా, సుబ్బారావు, రాఘవరావు, సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ వార్మింగ్ తగ్గించేందుకు కృషి

ప్రజాశక్తి-కాకినాడ

గ్లోబల్ వార్మింగ్‌ను తగ్గించాల్సిన బాధ్యత అందరిపైనా ఉదని గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి విఎల్ఎన్‌విఎస్.ప్రసాద్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎపి శాస్త్ర సాంకేతిక మండలి, సైన్స్ సిటీ ఆఫ్ ఎపి ఆధ్వర్యంలో వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. కాకినాడ కేంద్ర గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో శనివారం చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. 46 మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొని చక్కటి ప్రతిభను కనబరచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు పెంచాలని పిలుపునిచ్చారు. సర్వశిక్ష అభియాన్ సమన్వయకర్త చామంతి నాగేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణ స్పృహ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ బేసిక్ ఎడ్యుకేషన్ అండ్ లిటరసీ ఛైర్మన్ పివి.సుబ్బారావు, బాలవేదిక కన్వీనర్ నోరి బలరామకృష్ణ, జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, అకడమిక్ కో ఆర్డినేటర్ కె.వెంకట్రావు, గ్రంథాలయ పాలకుడు డి.రవి కుమార్ పాల్గొన్నారు.

పోటీల విజేతలతో నిర్వాహకులు

సైకిల్‌తో ఆరోగ్యకరమైన జీవనశైలి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

అన్ని వయసుల వారి ఆరోగ్యాన్ని పెంపొందించడానికి, వ్యాధులను నివారించడానికి, చక్కని జీవనశైలికి ప్రతిరోజూ సైకిల్ తొక్కాలని బోట్ క్లబ్ వాకర్స్ సంఘ అధ్యక్షుడు అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మోటార్ సైకిల్ కొనలేని పేదవారి వాహనం సైకిల్ అన్నారు. అయితే ఇటీవల ధనవంతులు కూడా ఆరోగ్యం కోసం సైకిల్ తొక్కుతున్నారని అన్నారు. సైకిల్ తొక్కడం వల్ల గుండె జబ్బులు, కొన్ని రకాల క్యాన్సర్లు ,మధుమేహం వంటి దీర్ఘకాలిక రోగాలు రాకుండా నివారించవచ్చు అని అన్నారు. సరళమైన, సరసమైన, శుభ్రమైన మరియు పర్యావరణానికి సరిపడే స్థిరమైన రవాణా సాధనం సైకిల్ అన్నారు. అందరూ సైకిల్ తొక్కడం వల్ల వాతావరణ కాలుష్యం నివారించడంతోపాటు పెట్రోల్ ఖర్చు కూడా ఉండదన్నారు. సమాజంలో సైకిల్ సంస్కృతిని పెంపొందించడానికి ప్రపంచ సైకిల్ దినోత్సవం జరుపుకుంటున్నామని అడబాల తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైకిల్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సుబ్బారావు, ఎస్.శ్రీనగేష్, రాజా, రాఘవరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులను గడువులోగా పూర్తిచేయాలి

ప్రజాశక్తి - ఆలమూరు

మనబడి నాడు-నేడు పనులను వేగవంతం చేసి నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని మండల విద్యాశాఖ అధికారి డి.మురళి సత్యనారాయణ అన్నారు. శనివారం ఆయన అధ్యక్షతన మండల విద్యావనరుల శాఖ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులకు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు పాఠశాలల అభివద్ధి పనులపై ఆయన నాడు-నేడు ఎఇ అంబేద్కర్ రాంజీతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో చేపట్టిన రెండో విడత పనులను ఈ విద్యా సంవత్సర ఆరంభం లోపు పూర్తి చేయాలన్నారు. అలాగే నిర్మాణ పనులలో అలసత్వం వహించకుండా ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఉపాధ్యాయులకు సహకరించి ఎటువంటి నాణ్యత లోపం లేకుండా నిర్మాణాలు పూర్తి చేయాలని వారు ఆదేశించారు. అనంతరం పాఠశాలలలో జరిగిన పనుల నివేదికల వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మహా అన్నదానం చేస్తున్న దృశ్యం

శృంగార వల్లభ స్వామికి రూ3.39 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలోని శ్రీ శృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం ఒకరోజు వివిధ టిక్కెట్ల ద్వారా రూ.2,62,630, అన్నదాన విరాళాల ద్వారా రూ.62,625, కేశఖండన ద్వారా రూ.13,900 ఆదాయం లభించిందని ఆలయ ఇఒ పులి నారాయణమూర్తి తెలిపారు. యాత్రికులకు ఉదయం పులిహార ప్రసాదం, వేసవిని దృష్టిలో పెట్టుకుని మజ్జిగ పంపిణీ, మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహించామన్నారు. యాత్రికులకు అర్చకులు, ప్రజా ప్రతినిధులు కుంచే బుచ్చిరాజు, కర్రి జగదీష్, ఆలయ సిబ్బంది కష్ణ, సత్యనారాయణ, స్వచ్ఛంద సేవకులు అంజనీకుమార్, గ్రామస్తులు సేవలందించారన్నారు.

జ్ఞానసముపార్జనతో నూతన ఆవిష్కరణలు

ప్రజాశక్తి -కాట్రేనికోన

ప్రతి విద్యార్థి సముపార్జించిన జ్ఞానాన్ని ప్రత్యక్ష అనుభవం ద్వారా పరిశీలించిన అనేక నూతన ఆవిష్కణలకు నాంది కలుగుతుందని చెయ్యేరు శ్రీనివాస స్వయం ప్రతిపత్తి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్‌వి ఎస్. పరమేశ్వర రావు అన్నారు. బిటెక్ మొదటి సంవత్సరం చదువుచున్న విద్యార్థులు శనివారం పారిశ్రామిక పర్యటన చేశారు. తూర్పు గోదావరి జిల్లా కేశవరం లో గల కోకో కోల కంపెని పారిశ్రామిక కేంద్రాన్ని సందర్శించారు. ఆ పరిశ్రమ నందు గల శీతల పానీయాల తయారీ విధానమును ప్రత్యక్షంగా పరిశీలించారు. పర్యటన అనంతరం కళాశాలలో విద్యార్థులతో సమావేశము నిర్వహించారు. పారిశ్రామిక పర్యటన లో కళాశాల ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ఎం.వెంకటేశ్వరరావు, అధ్యాపకులు పి.రవి కిషోర్, నాగేశ్వరరావు, గంగా తులసి, ఝాన్సీ, ఎం.సుపర్ణ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక పర్యటనకు వెలుతున్న శ్రీనివాస ఇంజినీరింగ్ విద్యార్థులు

భవన నిర్మాణాలను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

మండల పరిధిలో కాంట్రాక్టర్లకు ప్రభుత్వం బిల్లులు విడుదల చేసిన దృష్ట్యా పెండింగ్‌లో ఉన్న ఆర్‌బికె, వెల్నెస్ సెంటర్‌లు, తదితర భవన నిర్మాణం పనులు వేగవంతం చేయాలని ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, ఎంపిడిఒ డి.శ్రీలలిత ఆదేశించారు. శనివారం ఎంపిడిఒ కార్యాలయంలో మండల పరిధిలో అందరూ కాంట్రాక్టర్‌లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ఎంపిడిఒ శ్రీలిత అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాలవారీగా పెండింగ్‌లో ఉన్న భవనాల పనులపై సమీక్షించి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పిఆర్ ఇంజనీరు కె.మణిమాల, ఇఒపిఆర్‌డి కర్రి హరికృష్ణ, సత్యారెడ్డి, కార్యాలయ ఎఒ విప్పర్తి వీరసాయిబాబు, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు, కాంట్రాక్టర్‌లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి

రేషన్ కార్డుల కోసం దరఖాస్తుల స్వీకరణ

కొత్తపేట ఆర్‌డిఒ ముక్కంటి

ప్రజాశక్తి -కొత్తపేట

ఎపి పౌరసరఫరాల కమిషనర్(విజయవాడ) ప్రభుత్వ నిబందనలు ప్రకారం అర్హులైన లబ్ధిదారులందరికీ అన్ని పథకాల ప్రయోజనాల సంక్షేమం కోసం రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆర్‌డిఒ ఎం.ముక్కంటి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. క్యాలెండర్‌లోని సంవత్సరానికి రెండుసార్లు అనగా జూన్, డిసె ంబర్ నెలలో కొత్త రైస్ కార్డులు అందజేయవలసి ఉందన్నారు. ప్రస్తుతం జూఁలో అర్హులకు బియ్యం కార్డులు మంజూరు చేస్తారన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలు అనుస రించి అర్హులైన వారు ముఖ్యంగా ఒంటరి వ్యక్తులు, ఆశ్రయం లేనివారు, సంచార కుటుంబాల లబ్ధిదారులు సంబందిత గ్రామ వార్డు సచివాలయం ద్వారా లబ్దిదారులను దరఖాస్తు చేసుకునే విధముగా అవకాశం కల్పించారన్నారు.

వినతిపత్రం అందిస్తున్న సత్యానందం

సర్వర్ సమస్యలపై వినతి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సర్వర్ సమస్యను పరిష్కరించాలని శనివారం ఎండియు ఆపరేటర్లు శనివారం తహశీల్దారు లక్ష్మీ నరస కుమారిని కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికీ రేషన్ పంపిణీని సర్వర్ సమస్య వేధిస్తోందన్నారు. ఆ వీధిలో ప్రతి ఇంటివద్దా ఎండియు వాహనం వెళ్లి రేషన్ సరుకులు అందించాల్సి ఉండగా రేషన్ సరుకులు సబంధించిన సర్వర్లు సరిగా పనిచేయకపోవడంతో లబ్ధిదారులకు ఇక్కట్లు తప్పడం లేదు. వేలి ముద్ర ఆధారంగా రేషన్ అందజేసే విధానం నుంచి వేలి ముద్ర పడని వారికి ఐరిష్ ద్వారా రేషన్ అందజేయడానికి మార్పు చేశారన్నారు. మార్పు సంగతి ఎలా ఉన్నా ఈ నెలలో సర్వర్ పూర్తిగా డౌన్ అయిపోయిందన్నారు. మండల పరిధిలో ఈ నెల 1వ తేదీ నుండి రేషన్ సరుకులు పంపిణీ చేయాల్సి ఉండగా 3వ తేదీ సమీపించినా సర్వర్ సమస్యలు పరిష్కరించకపోవడంతో ఒక్కొక్కరికీ రేషన్ సరుకులు అందజేయాడానికి సుమారు 30 నిమషాల నుండి 40 నిమిషాలు సమయం పడుతోందని ఆపరేటర్స్ వాపోతున్నారు. ఆపరేటర్స్ అధ్యక్షులు దర్శిపాటి సత్యానందం తదితరులు ఉన్నారు.

KANAKADURGA
FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్ :- ఫస్ట్‌ఫ్లోర్, పద్మజ థియేటర్ రోడ్డు, మల్కిపురం
- ఫస్ట్‌ఫ్లోర్, బస్టాప్ ఎదురు, దేవరపల్లి.
- ఫస్ట్‌ఫ్లోర్, గణేష్‌చౌక్ సెంటర్, రవీంద్రభారతి స్కూల్ దగ్గర, నిడదవోలు.
- ఫస్ట్‌ఫ్లోర్, ద్వారకా కాంప్లెక్స్, బస్టాప్ ఎదురు, విక్టరీ గార్డెన్ ప్రక్కన, రావులపాలెం
బంగారు వేలం ప్రకటన
ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 26.06.2023 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 324.58 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వేంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.
ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
Cell : 8008812798

ఆనందరావు ఆత్మహత్యాయత్నానికి కారకులపై చర్యలకు డిమాండ్

ప్రజాశక్తి-అమలాపురం

దళిత యువకుడు దారా అనందరావు ఆత్మహత్యాయత్నానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని దళిత బహుజన మహిళా శక్తి జాతీయ కన్వీనర్ కొంకిరాజామణి డిమాండ్ చేశారు. శనివారం అమలాపురం శ్రీనిధి ఆస్పత్రిలో ఆనందరావును రాజామణి తదితరులు పరామర్శించారు అనంతరం నిజ నిర్ధారణ చేశారు. దౌర్జన్యం చేసిన వారిపై కేసు నమోదు చేయకుండా ఆనందరావుని చిత్రహింసలకు గురిచేసిన అంబాజీపేట ఎస్ఐ, సిఐ లను సస్పెండ్ చేయాలన్నారు. ఆనందరావుకు తల్లి దండ్రులు నుంచి హక్కుగా వచ్చి భూమిని ఆక్రమించడానికి ప్రయత్నించి, అర్ధరాత్రి అతనిపై దాడి చేసిన వారిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి కేసు నమోదుచేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఆనందరావుకు న్యాయం చేయాలన్నారు. దారా రమణమ్మూర్తి, దారా భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

పూడిక తీత పనుల పరిశీలన

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

మేజర్ డ్రైన్లలో పూడిక తొలగింపు పనులను నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు శనివారం పరిశీలించారు. వర్షాలు పడితే డ్రైన్లు మునిగే పరిస్థితి ఉన్నందున తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలోని చిన్న డ్రైనేజీలలో డీ-సిల్టేషన్ పనులు ప్రారంభించామన్నారు. మేజర్ డ్రైన్లను ఇంజనీరింగ్ విభాగం శానిటేషన్ విభాగం చేపట్టాల్సి ఉన్నందున సంబంధిత డిఇలు, ఎఇలు చొరవ తీసుకోవాలని ఎడిసి సూచించారు. ముందస్తు ప్రణాళిక లేకపోతే రానున్న వర్షాకాలంలో ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉన్నందున ఇప్పటినుంచి తగిన జాగ్రత్తలు వహించాలని ఎడిసి నాగ నరసింహారావు కోరారు. ఈ సందర్భంగా పారిశుధ్య పనులను కూడా ఆయన పర్యవేక్షించారు.

ఎలక్ట్రికల్ డివిజనల్ కార్యాలయం ఏర్పాటుకు డిమాండ్

ప్రజాశక్తి-కొత్తపేట

కొత్తపేట రెవెన్యూ డివిజన్ కేంద్రంగా కొత్తపేటలో ఎలక్ట్రికల్ డివిజన్ ఏర్పాటు చేయాలని చయాలనేయవలసి ఉందనికొత్తపేట టిడిపి నాయకులు ముత్యాల బాబ్జి, గుబ్బల మూర్తి డిమాండ్ చేశారు. శనివారాం వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం అమలాపురం డిఇ కార్యాలయం పరిధిలో ఉన్న డివిజన్ ను రామచంద్రపురం లో కలిపే ప్రతిపాదనలు జరుగుతున్నాయన్నారు. కొత్తపేట డివిజన్ ఏర్పాటు అయ్యే వరకు యథాతధంగా ఉంచాలన్నారు. కొత్తపేట నుంచి రామచంద్రపురం 45 కిలోమీటర్ల దూరంలో ఉందన్నారు. కొత్తపేట చుట్టు పక్కల ప్రాంతాల వారికి ఇబ్బంది అవుతుందన్నారు. ప్రజల సౌలభ్యం కోసం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేశారో అదే సౌలభ్యం కొరకు వెంటనే విద్యుత్ డివిజన్ ను కొత్తపేటలో ఏర్పాటు చేయలన్నారు.

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 91/2021
బిట్వీన్:
తమలంపూడి సత్యనారాయణ రెడ్డి, తండ్రి: కృష్ణారెడ్డి, R/o. డో.నెం. 3-82, మూలవీధి, పెదపర్తి గ్రామం, అనపర్తి మండలం, తూ॥గో॥జిల్లా, పిన్:533342. ...వాది
మరియు
ఏర్రపోతి విశ్వేశ్వరరావు, తండ్రి: సుబ్బారావు, డో.నెం. 10-18-4, మద్ది వారి వీధి, స్కూల్ ప్రక్కన, ప్రభాకర్ మాస్టరు, వీధి, ఎడిద, మండపేట మండలం, తూ॥గో॥జిల్లా, పిన్: 533234.
...ప్రతివాది
పై నెంబరు దావా గ్రంధమునకు గాను ప్రతివాది హాజరు నిమిత్తం మీకు ఎన్నిసార్లు కోర్టు సమన్లు /నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశ్యంపూర్వకంగా సదరు కోర్టు సమన్లు /నోటీసులు త్రిప్పి వేయుచున్నారు. కావున ది.20-06-2023న ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా మీ తరుపు అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని ఎడల సదరు దావాను మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు అనుసరించి మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది)
టి.వి.వి.రమణమూర్తి, అడ్వకేట్, దుప్పలపూడి. సెల్: 96527 36367

ఉప్పలంకలో 'జనం కోసం పవన్'

ప్రజాశక్తి -కరప

మండలంలోని ఉప్పలంకలో శనివారం జనసేన పార్టీ రూరల్ ఇన్‌ఛార్జి పంతం నానాజీ జనం కోసం పవన్ కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. గ్రామస్తుల సమస్యలు తెలుసుకున్నారు. ఇళ్ల పట్టాలు ఇచ్చారు గాని స్థలాలు చూపించ లేదని, మత్స్యకార గ్రామమైనా చాలా మందికి సబ్సిడీ లోన్లు లేవు, వలలు, డిజిల్, బోట్లు, ఇంజన్లు ఇవ్వలేదని, స్మశాన వాటిక లేదని, ప్రజలు పంచాయతీ అధికారులకి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని తెలిపారు. తదేకం ఫౌండేషన్ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చినా వైసిపి నాయకులు ఒప్పుకోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకుడు సంగాడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 94432
కాకినాడ, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99189